విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వెల : 2.00

# కుంభమేళాను పొడగించబోం
## యోగీ సర్కారు చివరి రోజు ఎప్పుడంటే..!



మహా కుంభమేళాను పొడిగించబోమని యూపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కుంభమేళాను పొడిగిస్తారని సోషల్ మీడియాలో కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్నీ ఒట్టి పుకార్లని, వాటిని నమ్మకూడదని తెలిపింది.మేళాను పొడిగిస్తామని యోగి సర్కారు ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటనా చేయలేదంటోంది. ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చే దాకా మేళాను పొడిగించేది లేదని ప్రయాగ్‌రాజ్ కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా.. ఈనెల 26న కుంభమేళా ముగియనున్నది.మహా కుంభమేళాను రోజులు పొడిగించాలని యోగి ప్రభుత్వానికి సమాజ్ వాదీ పార్టీ చీఫ్? అఖిలేశ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. భక్తులు ఊహించని రీతిలో హాజరవుతున్నారని అన్నారు. గతంలో ఇలాంటి కుంభమేళాలను 75 రోజుల పాటు నిర్వహించారని, ఈసారి రోజులను తగ్గించారని పేర్కొన్నారు. ''ఇంకా చాలా మంది భక్తులు మేళాలో పాల్గొనాలని అనుకుంటున్నరు. ఈ నేపథ్యంలో కుంభమేళా రోజులను పొడిగిస్తే బాగుంటుంది' అని అఖిలేశ్ తెలిపారు. ఫిబ్రవరి 17న రాత్రి 8 గంటల నాటికి కోట్ల మంది భక్తులు పవిత్ర జలాల్లో స్నానం చేశారు.


# వేములవాడ మహాశివరాత్రి ఉత్సవాలకు
## సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం



వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డిని అర్చకులు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం వేములవాడ దేవస్థానం అర్చకులు, అధికారులు సీఎం రేవంత్‌ను కలిశారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మహాశివరాత్రి జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కాగా, తెలంగాణలో అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి జాతర వేడుకలు ఈ నెల 25 నుంచి 27 వరకు వైభవోపేతంగా నిర్వహించనున్నారు. భక్తుల సౌకర్యార్థం జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# తెలంగాణ హైకోర్టులో విషాదం
## వాదిస్తూనే గుండెపోటుతో న్యాయవాది మృతి




దేశంలో గుండె పోటుతో చనిపోతున్న వారి సంఖ్య ఈ మధ్య కాలంలో క్రమంగా పెరుగుతోంది. వయసుతో సంబంధం లేకుండా.. ఆరు నెలల పిల్లల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఏదో ఒక పనిచేస్తూ ఒక్కసారిగా కార్డియాక్ అరెస్ట్?తో కుప్పకూలుతున్న ఘటనలు నిత్యం ఎక్కడో ఒక చోట వెలుగు చూస్తున్నాయి. వ్యాయామం చేస్తూ ఒకరు, డ్యాన్స్ చేస్తూ మరొకరు, సినిమా చూస్తూ ఇంకొకరు, కూర్చున్న వారు కూర్చున్నట్టే క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి తెలంగాణ హైకోర్టులో జరిగింది. కోర్టులో వాదిస్తూనే న్యాయవాది గుండెపోటుతో కుప్పకూలాడు. గమనించిన కోర్టు సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వివరాల ప్రకారం.. పసునూరి వేణుగోపాల్ అనే సీనియర్ న్యాయవాది మంగళవారం (ఫిబ్రవరి 18) ఓ కేసుకు సంబంధించి తన క్లైయింట్ తరుపున వాదనలు వినిపిస్తున్నారు. ఈ క్రమంలో గుండెపోటు రావడంతో లాయర్ వేణుగోపాల్ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన తోటి లాయర్లు, కోర్టు సిబ్బంది వేణుగోపాల్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించే క్రమంలో ఆయన కన్నుమూసినట్లు వైద్యులు నిర్ధారించారు. వాదనలు వినిపిస్తూ కోర్టులోనే గుండెపోటుతో వేణుగోపాల్ మరణించడంతో తోటి లాయర్లు సంతాపం వ్యక్తం చేశారు.

## మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు : మంత్రి పొన్నం



భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తన నివాసంలో ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్ళే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని ఆదేశించారు.

## మహాకుంభ మేళాలో సతీసమేతంగా పవన్ కల్యాణ్ పుణ్యస్నానం..




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ మహా కుంభమేళాలో పుణ్యస్నానమాచరించారు. ఆయన సమయంలో పవన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. యూపీలోని ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో వారంతా కలిసి పుణ్యస్నానాలాచరించారు.పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజినోవాతో పాటు కుమారుడు అకిరానందన్ కూడా ఉన్నారు. పవన్ వెంట దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సైతం ఉండడం గమనార్హం. పవన్ కల్యాణ్ జంధ్యంతో ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.పుణ్యస్నానం ఆచరించిన సమయంలో ఆయన చొక్కాను తీసేసి, ధోతీపైనే నీటి మునిగారు. పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులు గంగాదేవికి పూజలు చేసి.. హారతులు ఇచ్చారు. కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.సామాన్య భక్తులతో పాటు దేశ విదేశాల్లోని ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ కూడా సతీసమేతంగా మహా కుంభమేళాలో పుణ్యస్నానమాచరించిన విషయం తెలిసిందే.భక్తులు పవిత్ర నదిలో స్నానం చేస్తూ తరించిపోతున్నారు. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది సాధువులు, భక్తులు హాజరవుతున్నారు. శివతాండవం, భాగవత పారాయణం, గంగా ఆరతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఇందులో భాగంగా నిర్వహిస్తున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు



రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వొచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వొచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు.దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.

## తిరుమల కొండ ఎక్కుతూ...
## తెలంగాణ వ్యక్తి మృతి




మొక్కు తీర్చుకోవటానికి తిరుమల కొండకు వెళ్లిన భక్తుడు.. మెట్ల మార్గంలో కొండ ఎక్కుతూ గుండెపోటుతో చనిపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. 2025, ఫిబ్రవరి 18 న తెలంగాణ రాష్ట్రం షాద్ నగర్ ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల వెంకటేశ్ అనే వ్యక్తి తిరుపతి వెళ్లాడు.తిరుపతి నుంచి శ్రీవారి మెట్లు మార్గం నుంచి తిరుమల కొండ ఎక్కుతున్నాడు. 200 మెట్లు ఎక్కిన తర్వాత వెంకటేశ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గుండెపోటుకు గురయ్యాడు. గమనించిన తోటి భక్తులు.. తిరుమల అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరించారు. అప్పటికే భక్తుడు వెంకటేశ్ చనిపోయినట్లు చెప్పారు డాక్టర్లు.మెట్ల మార్గంలో అత్యవసర చికిత్స కోసం కొన్ని క్లీనిక్స్ ఏర్పాటు చేసింది తిరుమల తిరుపతి దేవస్థానం. ఈ మధ్య వాటి నిర్వహణ సరిగా లేదనే విమర్శలు, ఆరోపణలు ఉన్నాయి. కొండకు మెట్లు ఎక్కే సమయంలో ఏ భక్తుడికి అయినా అత్యవసర చికిత్స అవసరం అయితే.. మెట్ల మార్గంలోని ఆయా క్లీనిక్స్ లో ఉండే వైద్య సిబ్బంది వెంటనే చికిత్స అందిస్తారు. ఇటీవల ఆయా క్లినిక్స్ సరిగా పని చేయటం లేదనేది భక్తుల ఆరోపణలు.

# గ్రాడ్యుయేట్స్ కు కొండంత అండ కాంగ్రెస్ ప్రభుత్వం



**-భారీ మెజార్టీతో గెలిపించాలి ..**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు...**

**కరీంనగర్ ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి బిక్కుమల్ల రామ్ సాయి)**

గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి గ్రాడ్యుయేట్స్ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, ఇతర పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి మోసపోవద్దని సూచించారు. ఇతర అభ్యర్థులు చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు లేనిపోని హామీలు గుప్పిస్తూ గ్రాడ్యుయేట్లను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి ఏ మేరకు కృషి చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇక్కడ మాత్రం అనేక హామీలు ఇస్తూ గ్రాడ్యుయేట్లను మోసం చేసేందుకు బిజెపి నేతలు వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం అవుతాయని, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తయారు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.

## రంజాన్ మాసంలో మల్కాజిగిరి ముస్లింలకు నైట్ షాపింగ్ ఏర్పాటు చేయాలి



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 18 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**

పాతబస్తీ మాదిరిగా రంజాన్ మాసంలో మల్కాజిగిరి ముస్లింలకు నైట్ షాపింగ్ ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే మర్రి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన రంజాన్ పై సమీక్ష సమావేశం లో మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని మసీదులకు సంబంధించిన సదర్ల (ప్రెసిడెంట్ )తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ నెలాఖరున ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేసే ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా మసీదుల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాటు చేయవలసిన సదుపాయాలు మరియు ఇతర అంశాల పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల కుటుంబాలు ఉపవాస దీక్షలు చేసే సమయంలో మంచినీటి సరఫరా,విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అధికారులు కృషి చేయాలని, శానిటేషన్ సిబ్బంది రంజాన్ మాసంలో ప్రణాళిక బద్దంగా పనిచేయాలని కోరారు. పాత బస్తీ లో ఏర్పాటు చేసిన విధంగా రాత్రి సమయాల్లో షాపింగ్ కు మల్కాజిగిరిలో కూడా సముదాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ముస్లింల పక్షాన మాట్లాడడం చూసి ఎం.ఐ.ఎం తర్వాత ముస్లింల కోసం పోరాటం చేసే ఏకైక నాయకుడు మర్రి అని మజ్లిస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలోమల్కాజిగిరి నియోజకవర్గ ముస్లిం పెద్దలు మసీదుల సదర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ జోర్..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్ ని కలిసి బ్యాలెట్ పేపర్లో ఒకటో నెంబర్ అంజిరెడ్డి వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీజేపీ కార్యకర్తలు మంగళవారం రోజున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుందని అందువల్ల బీజేపీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 378 బూత్ అధ్యక్షుడు వజ్జేపెల్లి శ్రీకాంత్,బత్తిని స్వామి,గుంటి మహేష్, చిమ్మనగొట్టు శ్రీనివాస్,తిప్పారపు శ్రావణ్,భూమల్ల ప్రశాంత్,కర్ల అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ తల్లికి బోనాలుబి



**వేములవాడ ఫిబ్రవరి 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో బద్ధి పోచమ్మ తల్లికి అత్యంత వైభవంగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని డప్పు చప్పులతో మహిళలు బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. రజక సంఘం కులస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇప్పకూల అజయ్, మరిపల్లి రాజు, మైలారం రాము ,ఎం . నరసయ్య, పి రాయబోస్, పి .రాజు, ఇస్తారి, చిట్టి దేవయ్య, బోనాల శంకర్, ఎం శ్రీనివాస్, ఎం . లింగయ్య, సిహెచ్.దేవయ్య , ఎమ్మ .మైసయ్య, నారాయణ, సిహెచ్ శీను, పోతారం రాజు, శ్రీను,తదితరులు రజక సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 18 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంసింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసుబుక్కులను ఇవ్వాలని,సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని,సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్లు సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సిఎంపిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.మంగళవారం నాడు కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజియన్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రీజినల్ కమిషనర్ శ్రీమతి ఎం కనకమ్మ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కేడబ్ల్యా కిష్టాఫర్ లు ఈ ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎం పిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎం పీఎఫ్ సంస్థ వారు మరియు సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు.గత రెండు సంవత్సరాల నుండి సీఎం పిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ డబ్బులను ఖాతాబుక్కులలో అప్డేట్ చేసి వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ లో పర్మినెంట్ కార్మికుల మాదిరిగా లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు. దిగిపోయిన కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ జాప్యం కాకుండా వచ్చేటట్లుగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్,సురేష్, సంజీవరావు, రమణ, వినోద్, ఏసు, వెంకటలక్ష్మి, వాసవి, శ్రీను, నిర్మల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి



**– గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి..**

**గజ్వేల్ ఫిబ్రవరి 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రేపు 19 తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మన ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల మరియు పట్టభద్రుల సమావేశం కలదు అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారితో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ గారు, కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి ( తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ )గారు వారితో పాటు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ గారితో పాటు ముఖ్య నాయకులందరూ వస్తున్నారు కావున గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పట్టభద్రులు మీడియా మిత్రులు అందరూ ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని మనవి చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుకెందర్ రెడ్డి, నక్క రాములు, గుంటుకు శ్రీను, సమీర్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గడేపల్లి శ్రీను, జంగం రమేష్ గౌడ్, డప్పు గణేష్, దయాల యాదగిరి, అండిపూర్ బాలా గౌడ్, శ్రావణ్, మహేష్, కొడకాండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సైదాపూర్ మండలంలో ఇంటింటా ప్రచారం



**సైదాపూర్ ఫిబ్రవరి 18 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ స్థానాల పట్టభద్రుల %మీాజ% ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో వెన్కాపల్లీ సైదాపూర్ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పట్టభద్రులందరూ కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడం కోసం ఇంకా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఇంటింటా తిరిగి పట్టబద్రులకు వివరించారు .ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులందరూ కాంగ్రెస్ వైపు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నాదెండ్ల రాజ్ కుమార్ , సైదాపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్, మాజీ వార్డ్ మెంబర్ హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోనగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**-ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం,ఆశీర్వచనం అందజేసిన అర్చకులు....**

**వేములవాడ ఫిబ్రవరి 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపి,ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,ఆలయ అర్చకులు,అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు..ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి.మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భక్తులకు శీఘ్ర దర్శనం, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు ముమ్మరం చేసి రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించి మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్, ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, మామిడిపల్లి శరత్,వెంకన్న తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొండ దేవయ్య, పొలాస నరేందర్



**వేములవాడ ఫిబ్రవరి 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

పలువురు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర బీసీ సాధికారత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ లు మంగళవారం పరామర్శించారు..వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన బీసీ సాధికారత సంఘం రూరల్ మండల అధ్యక్షుడు లింగంపల్లి దేవయ్య తండ్రి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే జిల్లా బీసీ సాధికారత సంఘం ఉపాధ్యక్షుడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వేములవాడ కమిటీ ఉపాధ్యక్షులు గోగి కారి సత్యం గుండెపోటుతో మృతి చెందడం తో వారి మృతి పట్ల కొండ దేవయ్య, పొలాస నరేందర్ సంతాపం ప్రకటించారు.. వారి మరణం బాధాకరం అని అన్నారు. కార్యక్రమంలో మారం కుమార్ తోపుకారి సత్తయ్య ఇల్లందుల వెంకటేష్ కొండ కనకయ్య ఉయ్యాల భూమయ్య తదితరులు ఉన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ చేపట్టాలి



**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రోజు హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు , జిల్లా అధికారులతో సాగునీరు , త్రాగునీరు , నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా , రైతు భరోసా , రబీ సీజన్ కు సాగునీటి సరఫరా , యూరియా కొరత , రేషన్ కార్డుల జారీ , రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు , చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని , ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి , త్రాగునీటికి , నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జడ్పీ సీఈఓ శోభా రాణి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**-ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్ర రెడ్డి గార్డెన్స్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , బంజారా ఉత్సవ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను , వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని , ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని జిల్లా కలెక్టర్ హితవు పలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకొని , తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తెచ్చే విధముగా విద్యార్థులు చదవాలని , జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభ రాణి , టీజీఓఎస్ కోశాధికారి ఉపేందర్ రెడ్డి , ఎమ్మార్వో , ఎంపీడీవో , బంజారా ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి18(మనవార్త ప్రతినిధి):** భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులు, మట్టి తరలింపు, తదితర విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులలో భాగంగా తీసిన మట్టిని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తరలింపు జరగాలన్నారు. మట్టి తరలింపునకు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్గత రోడ్డు(అప్రోచ్ రోడ్డు)ను నిర్మించాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న చోట్ల రాత్రి వేళలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలించే వాహనాల నమోదు కోసం జంక్షన్,చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి రెవెన్యూ, పోలీస్, సాగునీటి పారుదల, మున్సిపల్ శాఖల సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ ఉండేటట్టు చూసుకోవాలన్నారు. పూడికతీత మట్టి కావాలనుకునేవారు క్యూబిక్ మీటర్ కు రూ. 72 చెల్లించి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్, కుడా, సాగునీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 19 నుంచి 28 వరకు స్వర్ణగిరి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు...





**-నేడు ఒక ప్రకటనలో వెల్లడించిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు..**

**-హాజరైన ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఈనెల 19 నుండి 28 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో నవాహ్నిక పంచకుండాత్మక ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 19 తేదీ నుండి 28వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొదటిసారిగా అద్భుతమైన విశేషం. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో అంకురార్పణ రోజున ఉదయం 6 గంటల నుండి 7 గంటల మధ్యలో మూలవిరాట్ పాదపద్మాలను స్పర్శించనున్న సూర్య కిరణాలు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని శ్రీవారి భక్తులందరూ దర్శించుకోని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. మొదటి సంవత్సరం బ్రహ్మోత్సవాలను స్వర్ణగిరి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 9 రోజుల పాటు విశేష సేవలు , హోమాలు అలాగే స్వామివారికి ప్రత్యేకంగా తయారు చేయించిన 12 రకాల వాహనాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహన సేవలో స్వామివారు ఉభయదీవేరులతో కలసి ఆలయ మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల విశేష కార్యక్రమాలు. 19-02-2025 బుధవారం రోజు ఉదయం 3 గంటలకు విశ్వక్సేన ఆరాధన , పుణ్యహవాచనం ఉత్సవారంభస్న పనం విశేషాలంకరణ. సాయంత్రం 6 గంటలకు భగవదనుజ్ఞ శుభ పరిషత్ ప్రార్థన విశ్వక్సేన ఆరాధన పుణ్యహవాచనం,ఈ ప్రణాళికలో భాగంగా శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు ప్రతి భక్తునికి అందేలా చూస్తామన్నారు. ప్రతిరోజు స్వామివాని దర్శించుకునే భక్తులందరికీ స్వామి వారి మహాప్రసాదాన్ని ఉదయం 8 నుండి నిరంతరాయంగా అందజేస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చే వారి కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలతో పాటు పార్కింగ్ , శానిటేషన్ వ్యవస్థ కూడా అందుబాటులో ఉండనున్నట్లు వారు తెలిపారు. ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని , మంచినీటి సౌకర్యాలను అందుబాటులో ఉంచనున్నట్లు , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ వారి సూచన మేరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే భక్తులలో పిల్లలు వృద్ధులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనల మేరకు ఆలయ ఆవరణలో అంబులెన్స్ తోపాటు ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో జరిగే విశేష కార్యక్రమాలను భక్తులందరూ దర్శించుకొని తరించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ గంభీరావుపేట లో విస్తృత ప్రచారం



కాంగ్రెస్ పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో ఇ రోజు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్వాట్కారి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విద్యావంతులను ప్రతి ఒక్కరిని కలిసి ఓటును అభ్యర్థించడం జరిగింది, క్రమ సంఖ్య 2, మీ ప్రాధాన్యత(1)ఓటింగ్ తేదీ: 27 ఫిబ్రవరి 2025 ప్రచార భాగంలో ముఖ్య అతిథులుగా సిరిసిల్ల ఇంచార్జీ ఆనంద్ పాల్గొన్నారు మరియు పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఎన్నికల ప్రచారం



**గంభీరావుపేట ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి**

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీఅభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గెలుపు కొరకు ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్ పత్తి స్వామి రాజ్ ఖుషి గుంపుల రవి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ జంగిటి రమేష్ రవి బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్ గౌడ్ నర్సింలు ఎర్ర భాస్కర్ హనుమాన్లు దేవేందర్ నాయక్ హరీష్ శంకర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల అయిలయ్య ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజు వేడుకలు



**-శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి దర్శనం అనంతరం బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వారి స్వగృహంలో కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి తన కూతురు అరుంధతికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్య రంగ సమస్యలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**ఫిబ్రవరి18బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి రమేష్)**తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం రోజున పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల మహాసభ నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరం నరవుతున్న కూడా ఇప్పటివరకు విద్యారంగ సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్రాప్తంగా 7వేల 200 ల కోట్ల దాకా స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనలు లేక విద్యార్థులు అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయలేక సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ప్రజల కొరకు మెరుగైన వైద్య సేవలు

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..**



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కొరకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టి పేట మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పకడల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి అనేక రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, పాఠశాల పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించి ఉపాధ్యాయులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెదక్ – నిజామాబాద్–ఆదిలాబాద్– కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎం.ఎల్.సి. పోలింగ్ కేంద్రం నం.32ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, ఇందులో ఉ పయోగకరమైన చెత్తను వేరుచేసి కంపోస్ట్ షెడ్కు తరలించే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలి



**వాజేడు పిబ్రవరి 18 మనవార్త**

ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని ములుగు జిల్లా విద్యాశాఖ ఏ ఎం ఓ మల్లారెడ్డి అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ట్రైనింగ్ లో పాల్గొన్న మల్లారెడ్డి ఐదు మండలాల (వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం ఏటూరు నాగారం మంగపేట) ఉపాధ్యాయులకు సూచనలు అందజేశారు.రానున్న కాలమంతా ఇంటర్నెట్ అనుసంధానంగా జరుగుతుందని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు శిక్షణ కేంద్రంలో ఇచ్చే సూచనలు పాఠశాలలో పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు విద్యార్థులకు పాఠాలు చక్కగా అర్థమవుతాయని ఉపాధ్యాయులకు పనిభారం తగ్గుతుందని కాబట్టి ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఐ ఎఫ్ పి విద్యార్థులకు ఉ పయోగకరం ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరమని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సమావేశంలో ఇంటర్ యాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం నిర్వహణ అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ఫ్లాట్ ప్యానెల్ లో విద్యార్థులకు అభ్యసన సులభం అవుతుందని ఎంఈఓ అన్నారు.ఉపాధ్యాయులందరూ ఫ్లాట్ ప్యానెల్ నిర్వహణ గురించి తెలుసుకొని ఫ్లాట్ ప్యానెల్ ను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులకు బోధన సులభం ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ తో ఉపాధ్యాయులకు బోధన సులభం అవుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు. సమయం వృధా కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ అంశాలను ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు అందించవచ్చు అని ఆనందరావు అన్నారు. ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉపాధ్యాయులకు సమయం మిగులుతుందని ఈ అదనపు సమయాన్ని విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడుతుంది అన్నారు. ఎటువంటి సందేహాలు లేకుండా ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని పొందాలని ఆనందరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హిందీ రిసోర్స్ పర్సన్ లు పొరిక స్వరూప్ సింగ్ జాకీర్ అలీ లకావత్ బాలాజీ ఐదు మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ని అడ్డుకునేందుకే బిఆర్ఎస్ దీక్షలు ధర్నాలు

**ఫిబ్రవరి 18 మనవార్త ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ని అడ్డుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు, దీక్షలు చేస్తూ ముఖ్యమంత్రి ని విమర్శిస్తున్నారని కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల పార్టీ అధ్యక్షులు జగన్. మున్సిపల్ అధ్యక్షులు మానయ్యతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఆమనగల్లులో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాజభోగాలు అనుభవించి పదవులు కోల్పోయి చిల్లర రాజకీయాలు చేస్తూ 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణ మాఫీ వడ్డీలకే సరిపోయాయన్నారు . కల్వకుర్తి ఎత్తిపోతల కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే సీఎం రేవంత్ రెడ్డి, లికల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో రూ.47 కోట్లు రైతులకు నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల(బీసీ) గణన, ఎస్సీ వర్గీకరణతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగానిలిచిందన్నారురైతుల సంక్షే మానికి ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి దేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు.ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల పాపం బిఆర్ఎస్ దే నన్నారు.లి కార్యక్రమంలోబిచ్య నాయక్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, చేగూరు వెంకటేష్,ధనంజయ ఖలీల్, అప్పం శ్రీను,అవ్వారి శివలింగం, అలీమ్ ,ఖాదర్,.కరీం,నాసర్ ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, , అనిత విజయ్, కాలే మల్లయ్య, పాండురంగయ్య, శ్రీశైలం, గాజుల శీను, అంజద్ ఖాన్, రహీం, ఫరీద్, సురేష్ నాయక్, నాజర్, శీను, విజయ్ రాథోడ్, మెకానిక్ బాబా, శేఖర్ గౌడ్, గాజులశీను. శీనునాయక్.మహేష్.పూసల పరమేష్.రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం లో మహాశివ రాత్రి జాతర నైపథ్యంలో పరిసర ప్రాంతాలను పరిశీలించిన వేములవాడ పట్టణ సిఐ. వీరప్రసాద్



**వేములవాడ ఫిబ్రవరి 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రానున్న మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను మంగళవారం రోజున ఆలయ ఈ ఈ రాజేష్ తో కలిసి టౌన్ సీఐ వీరప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు భద్రతా నేపథ్యంలో పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికతో ముందుకు వెళు తున్నట్లు పేర్కొన్నారు.మెయిన్ టెంపుల్,లడ్డు కౌంటర్, ఉచిత టిఫిన్, ఉచిత అన్నదానం,పార్కింగ్, క్యూలైన్స్,కోడె క్యూలైన్, కళ్యాణకట్ట తో పాటు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పరిశీలించారు.వారి వెంట ట్రాఫిక్ ఎస్ఐ. రాజు, ఏఎస్ఐ. మహేందర్, ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ప్రవీణ్, డి ఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, ఆలయ అధికారులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శేరిలింగంపల్లిలో అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నిస్తున్న జనసేన ఇంచార్జ్ మాధవరెడ్డి




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (మనవార్త ప్రతినిధి)**

తెలంగాణ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఈసీ చేర్చింది,సింబల్ ను రిజర్వ్ చేసింది,ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు,శేరిలింగంపల్లిలో సమస్యలు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారులను కలిసి పిర్యాదు చేసిన కూడా చర్యలు చేపట్టడం లేదు.ప్రజాప్రతినిధిలు శంకుస్థాపనలు చేసిన కూడా పనులు మొదలు పెట్టడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని , ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం అయిపోతుంటే కార్పొరేట్ , ప్రైవేట్ విద్యాసంస్థల ధన దాహానికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.చందానగర్ సర్కిల్ లో 100 కోట్లు పన్నులు వసూలు ఐనా కూడా అభివృద్ధి పనులను అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ సమస్యలను పట్టించుకోవడం లేదు.రోడ్లను తవ్వి కాంట్రాక్టర్లు మరమ్మతులు చేయడం లేదు.ఎక్కడ చూసిన రోడ్లు, గుంతలమయంగా కనిపిస్తున్నాయి.అడుగుకో గుంత ఏర్పడడంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు.వర్షాలు పడ్డప్పుడు రోడ్లపై గుంతలు ఏర్పడడం సహజం.కాగా ఇప్పుడు వర్షాలు లేకున్నా అదే పరిస్థితి ఉంది. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అభివృద్ధి పనులు చేయవలసిన అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా.. అక్రమ అక్రమ కట్టడాలు మాత్రం ఎక్కడా ఆగడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారుల తీరు సైతం మారడం లేదు. అధికారుల పనితీరుపై విమర్శలు గుప్పుమంటున్నా.. జిహెచ్ఎంసి అధికారులు ఎందుకో లైట్ తీసుకుంటున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. ఇల్లీగల్ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. 'అనేవాళ్లు అంటూనే ఉంటారు.. మనం చేసే పని చేసుకుందాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఉన్న స్థలానికి, కడుతున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. స్థలం తక్కువైనా సెల్లార్లు తవ్వి 7, 8 అంతస్థుల నిర్మాణానికి ఏమాత్రం తగ్గేది లేదంటున్నారు. ఎవరికేం పోయేది లేకున్నా జీహెచ్ఎంసీ మాత్రం భారీగా తన ఆదాయాన్ని కోల్పోతోంది. ప్రజా సమస్యల పైన ప్రజల తరఫున ప్రశ్నించడానికి శేర్లింగంపల్లి జనసేన పార్టీ "నమస్తే శేర్లింగంపల్లి" అనే నిదానంతో ప్రజల్లోకి వెళ్తున్నాం. ప్రజా సమస్యలను తీర్చడమే జనసేన పార్టీ శేర్లింగంపల్లి గా ముందుకు వెళ్తాం.

## గుండ్ల సింగారంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించిన స్వప్న మాధురి




**హసన్పర్తి ఫిబ్రవరి18(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని రెండోవ డివిజన్ వాజ్పేయి కాలనీలస్కర్ సింగారం లో మంగళవారం రోజు జిల్లా వైద్య అధికారిహొడాక్టర్ అప్పయ్య %ఖ%జిల్లా అడిషనల్ వైద్యా అధికారి,డాక్టర్ మదన్మోహన్ , టీబి ఆసుపత్రి సూపర్డెంట్ సునీత మరియు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి సహకారం తోహొహొమెగా హెల్త్ క్యాంప్ వాజ్పాయ్ కాలనీ లో నిర్వహించడం జరిగింది.సురక్ష కేంద్రం,టిబి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ ఇక్బల్ పాషా అధ్యక్షత వహించారు, డాక్టర్ శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ టీబీ హాస్పిటల్ మాట్లాడుతూ,వాజ్పేయి కాలనీ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం, అభినందనీయమని, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షాలు నిర్వహించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని అన్నారు.ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం వల్ల మీ వద్దకు వచ్చి పరీక్షలు నిరహించటం మూలంగా, మీ, యొక్క అనారోగ్య స్థితి తెలుస్తుందని చెప్పారు.లష్కర్ సింగారంహొహొమెడికల్ ఆఫీసర్ డాక్టర్ హైదర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో రక్త పరీక్షలు హెచ్ఐవి ఎయిడ్స్, సిఫిలిస్, హెపటైటిస్ బి, సి, షుగర్, బీపీ, డెంగు , మలేరియా, మరియూ సాధారణపరీక్షలు హెల్త్ క్యాంప్లో నిర్వహించడం జరిగింది అని తెల్పారు,ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వైద్య శిబిరంలో 150 మందికి పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని, తెలిపారు.జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య పరమైన కౌన్సిలింగ్ మరియు సుఖ లైంగిక వ్యాధుల పట్ల అవగాహనా మరియు ట్రీట్మెంట్ సమస్యల కోసం సంపూర్ణ సురక్ష కేంద్రం ను సంప్రదించాలని కోరారు, సమస్యలు ఉన్నట్లు తేలిన వారికి పలు సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు సూచిస్తూ అవసరమైన వారికి ఉచితంగా మెడిసిన్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.అనంతరం సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క కరపత్రాలను వారు ఆవిష్కరించారు.ఈ వైద్య శిబిరానికి సురేష్ ఐ సి టి సి కౌన్సిలర్, శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్, సూపర్వైజర్లు, బాబు, శ్రీనివాస్, టీబీ సెంటర్ కోఆర్డినేటర్లు సుధాకర్ , కిరణ్ , నాగేష్ ,ఈశ్వర్,ప్రాజెక్ట్ మేనేజర్ , ఆర్డిఎంఎం సిబ్బంది, వరంగల్ సంపూర్ణ సురక్ష కేంద్ర ఓ ఆర్ డబ్ల్యు ఎస్.హొహొసరిత, రాజేంద్రప్రసాద్, ఎఎన్.ఏం.లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలి



**–రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి తెలిపారు..**

**ములుగు పిబ్రవరి 18 మనవార్త**

మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం హైదరాబాద్ నుండి వేసవిలో త్రాగునీరు,విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు,యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాలు తనిఖీ ప్రజాపాలన కుటుంబ సర్వే దరకాస్తులు ఆన్లైన్ తదితర అంశాలపై ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిపి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పైపులైన్స్ లీకేజీ లు లేకుండా అరికట్టాలని అన్నారు.ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు.మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు.యాసంగి పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రాజెక్టులు, చెరువులల్లో నీటి లభ్యతను పరిశీలించాలని తెలిపారు. నిరంతరం తనికీలు నిర్వహిస్తూ అక్రమ నీటి వాడకాన్ని,నీటి వృధాను అరికట్టాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలోని సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రమం తప్పక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, స్థానిక వనరులను గుర్తించాలని తెలిపారు. లీకేజీ లు అరికట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్,ఈ ఈ పి ఆర్, డి సి ఎస్ ఓ,డి ఏ ఓ, డి ఈ ఎలక్ట్రిసిటీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో గ్రామంలో దొంగలు హల్ చల్

**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** ఇటిక్యాలలో కాంద్రపు ప్రసాద్ అనే వ్యక్తి ఈనెల 13వ తారికున ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లడం జరిగింది. ఈరోజు ఉదయం ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి గుర్తుతెలియని దొంగలు ఇంట్లో బీరువాలో ఉన్న చెవికమ్మలు దోచుకెళ్లారు. అదేవిధంగా ఇదే గ్రామంలో వేముల రామయ్య అనే వ్యక్తి నిన్న రాత్రి ఇంటికి తాళం వేసి పనికి వేల్లగా ఆయన ఇంట్లోకి చొరబడి తులం బంగారు చైన్ దొచుకెళ్లారు. వీటి విలువ 45వేల రూపాయలు ఉంటుంది. కాంద్రపు ప్రసాద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామనిలక్షెట్టిపేట రెండవ ఎస్ ఐ వై రామయ్య తెలిపారు.

# పిల్లల ఆరోగ్యానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం




**-డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ అధ్యక్షులు బొడ్డు రాజమల్లు..**

లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)ఎదుగుతున్న పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని డ్రాగన్ స్వార్డ్స్ కుంగ్ ఫూ అకాడమీ అధ్యక్షులు బొడ్డు రాజమల్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన కుంగ్ ఫు, కరాటే రాష్ట్రస్థాయి పోటీలలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ లక్షెట్టిపేట విద్యార్థులు కటాస్ భాగంలో రాజ్ కుమార్, అనాస్, అస్తోస్, కె.మణిదీప్, శివకుమార్, ఐషిక, అనిరుద్ గోల్డ్ మెడల్స్, జి. మణిదీప్, రామ్ చరణ్, రుద్రతేజ్, వీరు సిల్వర్ మెడల్స్, రిషిత్ వర్మ బ్రాస్ మెడల్, వెపన్స్ భాగంలో స్నిగ్ధ, రాజీవ్ సింగ్ గోల్డ్ మెడల్స్ సాధించారు. వీరిని అయన అభినందించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. మారిన మానవ జీవన విధానంలో శారీరక, మానసిక దృఢత్వం ఎంతో అవసరమన్నారు. తద్వారా క్రమశిక్షణ అలవడి మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. ఆత్మ రక్షణ విద్యలు మానసిక స్థైర్యాన్ని పెంపొదిస్తాయన్నారు. పట్టణంలో కరాటే కుంగ్ ఫూ నేర్చుకోవాలంటే 9866906150 నెంబరును సంప్రదించలన్నారు.

# వైభవంగా శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్శికోత్సవం



**జమ్మికుంట, ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి):** శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జమ్మికుంట మున్సిపల్ పరిధి మారుతి నగర్ లో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, కిశోరాచార్యుల ఆధ్వర్యంలో హెూమం, బలిహారం, పూర్ణాహుతి, స్వామివారికి అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ - శ్రీలత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పాండవ కృష్ణ ధ్యానక్షేత్రం వార్షికోత్సవ వేడుకలు




**గజ్వేల్ ఫిబ్రవరి 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో పాండవ కృష్ణ ధ్యానక్షేత్రం సప్తమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఏసీపి పురుషోత్తం రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిలో మానసిక ఒత్తిడి అనేది ఉంటుంది అది సహజం కూడా దీన్ని అధిగమించాలంటే శారీరకమైన యోగాసనాలతో పాటు మానసికంగా ధ్యానం ఎంతో ఉపయోగపడుతుంది ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న మహాలయ పిరమిడ్ ట్రస్టు సభ్యులను అభినందించారు, అలాగే ఈ పిరమిడ్ కోసం ఎకరం స్థలం ఇచ్చిన దాతలను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, నాయకులు నర్సింలు బాల్ రెడ్డి, రాజిరెడ్డి, వెంకట్ రావు, స్థల దాతలు కర్నాల కుటుంబ సభ్యులు, దాదాపు 200 మంది ధ్యాన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీనర్జీ క్రాఫ్ బెస్ట్ అవార్డు అందుకున్న గోలి సంతోష్



**గజ్వేల్ ఫిబ్రవరి 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ అధినేత ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మంగళవారం హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనర్జీ క్రాప్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ టెలివిజన్ యాంకర్ ఉదయభాను చేతుల మీదుగా సీనర్జీ క్రాప్ కంపెనీ వారి బెస్ట్ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ద్వారా రైతులకు సినర్జీ కంపెనీ వారి ఉత్పత్తులు అందించడం జరుగుతుందని, లాభాపేక్ష లేకుండా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగా సినర్జీ కంపెనీ వారు ఉమ్మడి మెదక్ జిల్లాలో బెస్ట్ సేల్ అవార్డు అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రసన్న హరికృష్ణ గెలుపు లక్ష్యంగా విస్తృత ప్రచారం..



**హుజురాబాద్ ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణను పట్టభద్రులు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపించాలని గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విద్యా వ్యాపారాన్ని చేస్తున్న కొందరికి గుణపాఠం చెప్పాలనే లక్ష్యంతో విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణ పోటీ చేస్తున్నందుకు తనకు మద్దతు ఇవ్వాలని అభిమానులు తెలిపారు. ఈ ఎన్నికల వార్ వన్ సైడ్ కావాలని పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణకు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ఎదురుకుంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో మన ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలువాల్సిన సమయము ఆసన్నమైందన్నారు. ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణంలోని క్రీడా మైదానంలో వాకర్స్ ను డీసీఎంఎస్ కాంప్లెక్స్ పట్టభద్రులను విద్యానగర్లో సూపర్ బజార్ అంబేద్కర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్ల వద్ద ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గొడిశాల రమేష్ డివిజన్ ఇంచార్జ్ అధ్వర్యంలో ఎర్ర శ్రీధర్, గదేపాక కుమార్ రాజా, మిడిదొడ్డి విజయ్ , అంతడుపుల శ్రీనివాస్ విస్తృత ప్రచార%శీ% నిర్వహించిన వారిలో ఉన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సిహెచ్ అంజిరెడ్డి గెలుపు కోసం ప్రచారం..




**జమ్మికుంట, ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సిహెచ్ అంజిరెడ్డి, గెలుపు కోసం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులు కలిసి వారి యొక్క విలువైన ఓటును బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి, అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, బిజెపి జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు ప్రచారం చేస్తూ పట్టాభద్రులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి గెలిస్తేనే నిరుద్యోగుల హక్కుల కోసం విధాన పరిషత్ లో ప్రశ్నించే గొంతుకై వారి సమస్యలపై ప్రభుత్వంపై నిలదీసే ఎమ్మెల్సీగా మారతాడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాజకీయ నాయకుడిగా నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన నాయకుడు కనుక గ్రాడ్యుయేట్స్ పక్షాన ఉంటూ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తారని తెలిపారు. గ్రాడ్యుయేట్స్ వారి యొక్క విలువైన ఓటును అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ చైతన్యవంతులు ఆలోచనపరులుగా ప్రశ్నించే గొంతును కోరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచపల్లి వెంకటేష్ ,లింగమూర్తి ,మల్లేష్, శ్రీనివాస్ సంపత్ ఆయా గ్రామల పట్టభద్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయండి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి)బీ**

-ాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్,జమ్మికుంట, వీణవంక ఇల్లందకుంట, కమలాపూర్, మండలాల్లో, రెండు మున్సిపాలిటీ పట్టణాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం నిరుద్యోగులకు 55 వేల పైచిలుకు ఉద్యోగాలు అందజేసిందని,42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీన్ని ఓటర్ల ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఇతర అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని విద్యాసంస్థల పేరునే తన ఇంటిపేరుగా మార్చుకొని,పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తారని, వాటి పరిష్కారం కృషి చేస్తారని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టభద్రులను ఇబ్బందులకు గురి చేసిందనీ,సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో అడుకుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నామని తెలిపారు.బీజేపి పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని,దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్రభుత్వ రంగంతో పాటు,ప్రయివేటు రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని దీనికి సూచికగా ఇటీవలి దావోస్ పర్యటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే నిదర్శనమని అన్నారు.రాబోయే మూడు,నాలుగు నెలల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తామని తెలిపారు.

# ఏకశిల ఈ టెక్నోస్కూల్ వార్డెన్ సందీప్ పై చర్యలు తీసుకోవాలి



**హసన్ పర్తి ఫిబ్రవరి18(మనవార్త ప్రతినిధి):** హసన్పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ తమరీతో మనవి చేయునది ఏమనగా నేను అనగా ఆరె దేవేందర్ కులం కురుమ గ్రామం,బండపల్లి మం, టేకుమట్ల జిల్లా,భూపాలపల్లి: నాయొక్క కుమారుడు ఆరె చంద్రుడు వయస్సు 14 సంవత్సరాలు. వాసన్పర్తి మండలంలోని పెంబర్తి శివారులోగల ఏకశిల ఈ ' టెక్నో స్కూల్ లో 8.వ, తరగతి చదువుతున్నాడు.విసిటింగ్ కి వెళ్లిన నేను అరె దేవేందర్ స్కూకి వెళ్లి పిలవగా ఏడ్చుకుంటూ వచ్చిన కుమారుడిని చూసి ఏమైంది అని అడగగా తేది. 17-2-2025 రోజున సాయంత్రం 5 గంటల సమయంలో నా కుమారునియొక్క స్నేహితుడు సాయికృష్ణ, నానమ్మ చనిపోయిందని తెలవడంతో సాయి కృష్ణ ఏడ్చుకుంటూ పైన రూమ్ డార్మెటరూమెలోకి పోతున్నాడు నా కుమారుడు ఓదార్చుటకు డార్మెట్ రూమ్ కి వెళ్లి ఓ దర్చిస్తుండగా ఈక్రమంలో నన్న నానాభూతులు తిడుతూ చేతిలోని కర్రతో ఇష్టారీతిగ కొట్టినాడని చెప్పినాడు. ఎవరూ కొట్టినారు అని అడుగగా సందీప్ అనే వార్డెన్ కొట్టినాడని చెప్పినాడు. దీని విషయంలో యాజమాన్యం. గౌరు . తిరుపతారెడ్డికి ఫోన్ చేయగా స్పందించలేదు- అక్కడ ఉన్న వారు.స్టాప్ కూడ స్పందించ డంలేదు.కావున మీరు. నా కొడుకును కొట్టిన వార్డెన్ సందీప్ పై ఏకశిల యాజమాన్యం, గౌరుతిరుపతిరెడ్డిపై చర్యరీత్యా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని మనవి.